بِسۡمِ اللّٰہِ الرَّحۡمٰنِ الرَّحِیۡمِ   نَحۡمَدُہٗ وَنُصَلِّیۡ عَلٰی رَسُوۡلِہِ الۡکَرِیۡمِ   وَعَلٰی عَبۡدِہِ الۡمَسِیۡحِ الۡمَوۡعُوۡد

**Summary of Friday Sermon Hazrat Khalifatul Masih V 15.11.2024 (Telugu)**

# హుదైబియా శాంతి ఒప్పంద నేపథ్యంలో
# మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం జీవిత చరిత్ర ప్రస్తావన

హజ్రత్ అమీరుల్ మోమినీన్ ఖలీఫతుల్ మసీహిల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ 15.11. 2024 తేదీన – మస్జిద్ ముబారక్ ఇస్లామాబాద్, టిల్‌ఫోర్డ్, లండన్, ఇంగ్లాండ్‌లో ప్రసంగించిన ఖుత్బా జుమా సారాంశము

أَشۡهَدُ أَنۡ لَا إِلٰهَ إِلَّا اللّٰهُ وَحۡدَهٗ لَا شَرِيۡكَ لَهٗ وَأَشۡهَدُ أَنَّ مُحَمَّدًا عَبۡدُهٗ وَرَسُوۡلُهٗ أَمَّا بَعۡدُ فَأَعُوۡذُ بِاللّٰهِ مِنَ الشَّيۡطٰنِ الرَّجِيۡمِ۔ بِسۡمِ اللّٰهِ الرَّحۡمٰنِ الرَّحِيۡمِ۔ اَلۡحَمۡدُ لِلّٰهِ رَبِّ الۡعٰلَمِيۡنَ۔ الرَّحۡمٰنِ الرَّحِيۡمِ۔ مٰلِكِ يَوۡمِ الدِّيۡنِ۔ إِيَّاكَ نَعۡبُدُ وَإِيَّاكَ نَسۡتَعِيۡنُ۔ اِهۡدِنَا الصِّرَاطَ الۡمُسۡتَقِيۡمَ۔ صِرَاطَ الَّذِيۡنَ أَنۡعَمۡتَ عَلَيۡهِمۡ غَيۡرِ الۡمَغۡضُوۡبِ عَلَيۡهِمۡ وَلَا الضَّآلِّيۡنَ۔

తషహ్హుద్, తఅవ్వుజ్, సూర ఫాతిహా పఠనానంతరం హుజూరె అన్వర్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ ఇట్లు ఉపదేశించారు. నేడు హుదైబియా శాంతి ఒప్పంద నేపథ్యంలో ప్రస్తావన మొదలు పెడతాను. హుదైబియా శాంతి ఒప్పందం జిల్ ఖాదా హిజ్రి 6వ సం॥ అనగా మార్చి 628వ సం॥లో సంభవించినది. దీనిని హుదైబియా యుద్ధం అని కూడ అంటారు.

హుదైబియా యుద్ధం గురించి అల్లాహ్ తఆలా పూర్తి ఒక అధ్యాయం అనగా అల్‌ఫతహ్ అధ్యాయంను అవతరింప జేశాడు. ఈ అధ్యాయపు ఆరంభ సూక్తులలో అల్లాహ్ తఆలా ఇట్లు ఉపదేశించెను. మేము మీకు ఒక స్పష్టమైన విజయమును ప్రసాదించితిమి. దీని ఫలితముగా నీ గురించి చేయబడిన, ముందు గడిచిన ఆ పాపములను కూడ అల్లాహ్ కప్పి వేయును. ఇంత వరకు జరగని (కాని ముందు జరిగే ఆస్కారము గలదు) వాటిని కూడ కప్పి వేయును. నీపై తమ అనుగ్రహమును పూర్తి చేయును. నీకు సత్పథము చూపును.

హుదైబియా ఒక బావి పేరు. ఇది ఆరంభ ఇస్లాంలో ప్రయాణికులకు, హజ్ యాత్రికులకు ఉపయోగపడేది. కాని ఇక్కడ ఎలాంటి జనావాసం లేకుండెను. ఈ ప్రాంతం మక్కా నుండి 9 మైళ్ళ దూరంలో ఉన్నది. హుదైబియా అనేది మక్కా పవిత్ర పశ్చిమ సరిహద్దు.

కథనాలు, చరిత్రతతో తెలుస్తున్నదేమనగా హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం ఒక స్వప్నం వలన హుదైబియా ప్రయాణం చెపట్టిరి. స్వప్నంలో వారి సల్లల్లాహు అలైహి వసల్లంకు ఇట్లు చూపించబడెను. వారు సల్లల్లాహు అలైహి వసల్లం తమ అనుచరులతో కలిసి శాంతియుతంగా, తమ తల వెంట్రుకలను తీయించుకొని, తమ కేశములను కత్తిరించుకొని మక్కాలో ప్రవేశించారు. అనగా వారు సల్లల్లాహు అలైహి వసల్లం బైతుల్లా (ఖానా కాబా)లో

ప్రవేశించారు. దాని తాళం చెవి తీసుకొనిరి. అరఫాత్‌లో విడిది చేసేవారితో కలిసి విడిది చేసిరి. ఈ స్వప్నం వలన వారు సల్లల్లాహు అలైహి వసల్లం అరబ్ వాసులు, చుట్టు ప్రక్కల గ్రామీణ ప్రజలను తమతో కలిసి ప్రయాణించాలని ఆహ్వానించిరి. ఈ ప్రయాణంలో ముస్లిములు తమ కోశ కత్తులు తప్ప మిగతా ఆయుధాలను తీసుకోవద్దని కూడ సూచించిరి. ఇంటి నుండి బయలు దేరుతున్నప్పుడు ఆ కాలంలో ఖడ్గం తప్పకుండా తమ దగ్గర పెట్టుకునేవారు. ఖడ్గం ఎవరి దగ్గర ఉంటుందో అతడు యుద్ధం చేయుట అనివార్యమేమి కాదు. ఆయుధాలు తమ వద్ద పెట్టుకోకూడదనే విషయం గురించి మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంను హజ్రత్ ఉమర్ (రజి) అడుగగా దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇట్లనిరి. నేను ఉమ్రా ఉద్దేశం తో వెళ్తున్నాను. అందుకే తమ వెంట ఆయుధాలు పెట్టుకోకూడదని భావించాను.

హజ్రత్ మిర్జా బషీర్ అహ్మద్ గారు రజియల్లాహు అన్‌హు ఈ స్వప్నంను ప్రస్తావిస్తు ఇట్లనిరి. వారు సల్లల్లాహు అలైహి వసల్లం ఈ స్వప్నం చూసిన తర్వాత ఉమ్రా కొరకు బయలు దేరుటకు సన్నాహాలు చేసుకోవాలని అనుచరులకు పిలుపునిచ్చిరి.

ఉమ్రా అనగా ఒక రకమైన చిన్న హజ్ అని భావించవచ్చును. కొన్ని ఆచారాలను విడిచి ఖానా కాబా ప్రదక్షిణ చేసి బలిదానం ఇవ్వబడుతుంది. ఈ ప్రార్థన కొరకు సంవత్సరంలోని ఏదేని భాగం ప్రత్యేకించబడి లేది. సంవత్సరం పొడుగునా ఎప్పుడైనా ఏ వాతావరణంలోనైనా ఈ ప్రార్థన చేయవచ్చును.

హుదైబియా యుద్ధంలో ముస్లింల సంఖ్య గురించి వివిధ కథానలు గలవు. వాటిలో ఒక వెయ్యి నుండి పదిహేడు వందల వరకు సంఖ్య ప్రస్తావించబడెను. హుదైబియా ప్రయాణంలో వారి సల్లల్లాహు అలైహి వసల్లం సతీమణి హజ్రత్ ఉమ్మే సల్మా (రజి) వారి వెంట ఉండిరి. వారు సల్లల్లాహు అలైహి వసల్లం జుల్ ఖాదా ఆరంభంలో సోమవారం రోజున బయలు దేరిరి. జుల్ హలీఫా చేరుకొని అక్కడ జుహ్‌ర్ నమాజ్ సలివి, బలిదానపు పశువులను తెప్పించు కొనిరి. వాటి సంఖ్య 70 వరకుండెను. వాటికి హారాలు వేయబడెను. అనంతరం ఒంటెలపై గుర్తింపునకు గుర్తులు పెట్టబడెను. మిగతా పశువులపై ఒక అనుచరుడు హజ్రత్ నాజియ (రజి) గుర్తులు పెట్టిరి. ఈ ప్రయాణంలో ముస్లింల వద్ద రెండు వందల అశ్వములుండెను.

ఖురైష్ పరిస్థితులను తెలుసుకొనుటకు ఒక దూతను మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ముందుకు పంపిరి. మరింత జాగ్రత్త చర్యలకు ఇవరమై మంది అనుచరులతో మరొక

బృందంను ముందుకు పంపిరి. రౌహా ప్రాంతానికి చేరుకున్నప్పుడు అక్కడ అన్యారాధకులున్నారని వారు అకస్మాత్తుగా దాడి చేయవచ్చునని వారి సల్లల్లాహు అలైహి వసల్లంకు తెలిసినది. ఈ సమాచారం తెలియగా హ్రజత్ అబూఖతాద అన్సారి (రజి)ను ఒక బృందంతో ముందుకు పంపిరి.

ఈ ప్రయాణంలో ప్రజలు వారి సల్లల్లాహు అలైహి వసల్లం ముందట గుమికూడిరి. వారి సల్లల్లాహు అలైహి వసల్లం ముందట ఒక నీళ్ల పాత్ర ఉండెను. దానితో వారు సల్లల్లాహు అలైహి వసల్లం వుజూ చేసుకుంటుండిరి. ఏమిటి ? అని వారు సల్లల్లాహు అలైహి వసల్లం అడిగిరి. అనుచరులు (రజి) ఇట్లు వేడుకొనిరి. మీ వద్ద నున్న ఈ పాత్రలోని నీళ్ళు తప్ప మాలో ఎవరి దగ్గర కూడ త్రాగుటకు గాని వుజు చేసుకొనుటకు గాని నీళ్ళు లేవు. వారు సల్లల్లాహు అలైహి వసల్లం ఈ విషయం విని ఆ పాత్రలో తమ హస్తం పెట్టిరి, తక్షణమే వారి సల్లల్లాహు అలైహి వసల్లం వ్రేళ్ళ నుండి నీళ్ళ చెలిమలు చిమ్మడం మొదలైనవి. హ్రజత్ జాబిర్ (రజి) ఇట్లు ఉల్లేఖించారు. మేము ఆ నీటిని త్రాగినాము, వుజు చేసుకున్నాము, మేము సంఖ్యలో ఒక లక్ష మంది ఉన్నను ఆ నీరు మాకు సరిపోయేది.

మహిమల గురించి హ్రజత్ మసీహ్ మౌఊద్ అలైహిస్సలాం ఇట్లనిరి. దైవంతో సంబంధం ఏర్పడిన తర్వాత కొన్ని సార్లు మానవునితో మానవ శక్తులకతీతమైన విషయాలు వెలువడుతాయి. అవి దైవ శక్తుల రూపంలో ఉంటాయి. స్వంత అధికారంతో అనేక మహిమలను దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం చూపించారు. అవి దుఆల (ప్రార్థనల) వలన వెలువడలేదు.

ముస్లింలు యుద్ధ ఉద్దేశంతో కాకుండా కేవలం ఖానా కాబా దర్శన నిమిత్తం వస్తున్నారని తెలిసినను ఖురైష్ ముస్లింలను మక్కాలో ప్రవేశించకుండా నిలువరించాలని సంకల్పించిరి. ఖురుష్ యుద్ధం కొరకు పెద్ద సైన్యంను సిద్ధం చేసుకున్నారని, మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంను ఖానా కాబాకు చేరకుండా ఆపుతరనే విషయం దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంకు తెలిసినది. ఈ విషయం విని వారు సల్లల్లాహు అలైహి వసల్లం ప్రజలతో సలహాలు తీసుకొని ఖానా కాబా వైపు ప్రయాణాన్ని కొనసాగించిరి.

మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం హుదైబియా పర్వతం వరకు చేరుకున్నప్పుడు వారి సల్లల్లాహు అలైహి వసల్లం ఒంటె ఖస్వా కూర్చున్నది. ఎంత ప్రయత్నించినను నిలబడలేదు. ఖస్వా మొండి కేసిందని ప్రజలు అనిరి. బదులుగా మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం

ఇట్లనిరి. ఖస్వా మొండికేయలేదు. దీనికి ఇలాంటి అలవాటు కూడ లేదు. ఏనుగులను ఆపిన పవిత్ర ఉనికి అల్లాహ్ తఆలాయే దీనిని కూడ ఆపెను. ఎవరి చేతిలో నా ప్రాణమున్నదో అతడి ప్రమాణంగా! పుణ్యక్షేత్రాల గౌరవం కొరకు ఖురైష్ ఏమి అడిగినా నేను అది వారికి తప్పక ఇస్తాను. అనంతరం వారు సల్లల్లాహు అలైహి వసల్లం ఒంటెను కోపగించగా అది లేచి నిలబడింది.

హుదైబియా ప్రాంతంలో ఏ హౌజ్ వద్ద ముస్లింలు విడిది చేసిరో ఆ హౌజ్ నుండి ప్రజలు నీళ్ళు తీసుకోవడం మొదలు పెట్టిరి. కొద్ది సమయంలోనే ఈ హౌజ్ ఎండిపోయింది. హజ్రత్ నాజియ (రజి) ఇట్లు ఉల్లేఖించారు. నీటి కొరత ఫిర్యాదు వలన దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం నన్ను పిలిచి తమ విల్లు నుండి ఒక బాణం తీసి నాకిచ్చిరి. అనంతరం చెలిమ నీటిని ఒక పాత్రలో తెప్పించుకొనిరి. వారు సల్లల్లాహు అలైహి వసల్లం వుజూ చేసుకొనిరి. కుల్లి చేసి ఈ పాత్రలోనే ఉమ్మిరి. ఎండిపోయిన చెలిమలో ఈ నీటిని పోసి, దాని నీటిలో ఈ బాణంను నాటుమని చెప్పిరి. కావున నేను అలాగే చేశాను. వారిని సత్యంతో పంపిన దేవుని సాక్ష్యంగా నేను చాలా కష్టంతో ఆ హౌజ్ నుండి బయటికి రాగలిగాను. నా చుట్టూ నీళ్లు నిండి పోయెను. గిన్నెలో నీళ్లు పొంగినట్లే చెలిమలో నీళ్లు పొంగుతుండెను. చివరికి నీళ్లు చాలా పైకి చేరుకున్నాయి. మొత్తం నిండిపోయెను. ప్రజలు దాని చుట్టు పై నుంచే నీళ్ళు నింపుకోసాగిరి. వారిలోని చివరి వ్యక్తి కూడ దాహం తీర్చుకొనెను.

హుదైబియా గురించి మరిన్ని వివరాలు తర్వాత ప్రస్తావిస్తానని తెలిపిన తర్వాత హుజూరె అన్వర్ ఇద్దరు మృతుల గురించి ప్రస్తావించి వారి పరోక్ష అంత్యక్రియ ప్రార్థన చదివింతునని ప్రకటించిరి. ఒకరు అమరులైన చిరంజీవి షెహెర్ యార్ రకీన్ తండ్రి ముహమ్మద్ అబ్దుల్లాహ్ వహ్హాబ్ ఆఫ్ బంగ్లాదేశ్. మరొకరు అబ్దుల్లాహ్ అసద్ ఔదహ్ గారు ఆఫ్ కబాబీర్.

اَلْحَمْدُ لِلّٰہِ نَحْمَدُہٗ وَنَسْتَعِیْنُہٗ وَنَسْتَغْفِرُہٗ وَنُؤْمِنُ بِہٖ وَنَتَوَکَّلُ عَلَیْہِ ۔ وَنَعُوْذُ بِاللّٰہِ مِنْ شُرُوْرِ اَنْفُسِنَا وَمِنْ سَیِّئَاتِ
اَعْمَالِنَا ۔ مَنْ یَّھْدِہِ اللّٰہُ فَلَا مُضِلَّ لَہٗ وَمَنْ یُّضْلِلْہُ فَلَا ھَادِیَ لَہٗ ۔ وَنَشْھَدُ اَنْ لَّآ اِلٰہَ اِلَّا اللّٰہُ وَنَشْھَدُ اَنَّ مُحَمَّدًا عَبْدُہٗ
وَرَسُوْلُہٗ ۔ عِبَادَ اللّٰہِ رَحِمَکُمُ اللّٰہُ! اِنَّ اللّٰہَ یَاْمُرُ بِالْعَدْلِ وَالْاِحْسَانِ وَاِیْتَآءِ ذِی الْقُرْبٰی وَیَنْھٰی عَنِ الْفَحْشَآءِ وَالْمُنْکَرِ
وَالْبَغْیِ ۔ یَعِظُکُمْ لَعَلَّکُمْ تَذَکَّرُوْنَ ۔ اُذْکُرُوا اللّٰہَ یَذْکُرْکُمْ وَادْعُوْہُ یَسْتَجِبْ لَکُمْ وَلَذِکْرُ اللّٰہِ اَکْبَرُ ۔

*(Summary: Office Nashr-o-Isha'at, Translation: Incharge Telugu Desk)*